# ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

**గడివేముల, నవంబర్ 20, (ఆంధ్రప్రభ) :** గ్రంథాలయం నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం గ్రంథాలయ అధికారి వి. వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్బంగా ముఖ్యఅతిథిగా ఈవోఆర్డీ మహిధరరెడ్డి, ఏవో హేమసుందర్‌రెడ్డి, సరస్వతి పటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఈవోఆర్డీ మాట్లాడుతూ మన ఊరు మన గ్రంథాలయం లో ప్రతిరోజు గ్రంథాలయానికి ఒక గంట కేటాయించి పుస్తక పఠనం అలవాటు చేసుకుని ఇక్కడ మీకు నచ్చిన పుస్తకాలు తీసుకొని చదవవచ్చు లేదా ఇండ్లకు తీసుకొని వెళ్లవచ్చు. చిన్న వయసులో గ్రంథాలయానికి వచ్చే అలవాటు చేసుకోవాలన్నారు.ఏవో హేమ సుందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని ప్రతి ఇంట్లో పూజ గది ఎలా ఉంటుందో అలాగే ఒక లైబ్రరీ ఉండటం కూడా ముఖ్యం ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవర్చుకోవాలని సూచించారు. గ్రంథాలయాధికారి వి. వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్య పుస్తకాలను మాత్రమే కాకుండా ఇతర పుస్తకాలను చదవడం వలన ఎన్నో కొత్త కొత్త విషయాలు తెలుసుకుంటారని అలాగే పుస్తక పఠనం వలన మంచి ఏదో, చెడు ఏమిటో తెలుసుకోగలరు అని విద్యార్థులకు సూచించారు. తదనంతరం అవయవ దానం గురించి అవగాహన విద్యార్థుల పాత్ర అనే అంశంపై వ్యాసరచనపోటీలలో ఐదు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థికి బహుమతిని అందజేస్తున్న అధికారులు

పాల్గొన్న ప్రతి స్కూల్‌కు ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి, తృతీయ బహుమతి, ఈవో ఆర్డి మహేందర్ రెడ్డి, గ్రంథాలయ అధికారి, వెంకటేశ్వర్ రెడ్డి, వ్యవసాయ అధికారి హేమసుందర్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలకు, అధికారులకు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పొలం పిలుస్తోంది


రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయాధికారి

**గడివేముల, నవంబర్ 20, (ఆంధ్రప్రభ) :** మండలంలోని గడిగరేవుల, తిరుపాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది, కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారి హేమ సుందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో రబి 2024 సంవత్సరం నుంచి పంటల బీమాను రైతులే స్వయంగా ప్రీమియం పంటల వారీగా చెల్లించుకోవాలనీ వ్యవసాయ అధికారి రైతులకు తెలిపారు. ఒక ఎకరానికి శనగపప్పుకు 84 రూపాయలు , వరికి 126 , జొన్నకు 59 , మినుముకు 48 , వేరుశనగకు 64 ,ఉల్లిగడ్డకు 90 రూపాయలు. రైతు ప్రీమియం స్వయంగా చెల్లించి పంటల బీమా సౌకర్యాన్ని పొందవలసి ఉంటుంది.చివరి తేదీ డిసెంబర్ 15వ తేదీ అదే విధంగా రబి 2024 సంవత్సరంలో ఈ పంట కార్యక్రమం ప్రారంభమైంది కాబట్టి రైతు సోదరులందరూ మండలంలో వేసినటువంటి వివిధ పంటలకు సంబంధించి పంట నమోదును రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాధికారి హేమ సుందర్ రెడ్డి తెలిపారు. ఇందుకు జతపరచవలసిన పత్రాలు. ఆధార్ కార్డు, వన్ బి, లేదా పాస్ పుస్తకం జిరాక్స్‌బ్యాంకు అకౌంట్ నెంబరు, ఫోన్ నెంబర్, సర్వే నంబర్లులో వేసినటువంటి పంటలను దానికి ఎదురుగా రాసి సంతకం చేసి రబీ పంట సాగు వివరాలు సంతకం చేసి రైతు సేవా కేంద్రంలో ఇవ్వాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న అధికారులు

## ఎస్సీ, ఎస్టీ, ఫోక్సో చట్టాలపై అవగాహన

**గడివేముల, నవంబర్ 20, (ఆంధ్రప్రభ) :** మండల కేంద్రమైన గడివేముల ఆదర్శ పాఠశాల నందు బుధవారం ఎస్సై, సిసి, నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టి, వాస్కో చట్టాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ సిఐడి, డిజిపి రవిశంకర్ అయ్యనార్ నేతృత్వంలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నూల్ సిఐడి రీజినల్ ఆఫీసర్ డిఎస్పి వాహిద్ భాష, నంద్యాల డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, పాణ్యం సిఐ, కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి చింతామణిలు పాల్గొని ఎస్సీ, ఎస్టీ,వాస్కో చట్టాలపై అవగాహన కల్పించి ఏదైనా అనుకున్నా సంఘటన జరిగిన ప్పుడు చట్టం ప్రకారం ఎలా రక్షణ పొందాలి అని విద్యార్థులకు, ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఎంపీడీవో వాసుదేవ గుప్త, తహశీల్దార్ వెంకటరమణ, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శైలజ, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాసభలను జయప్రదం చేయండి

**డోన్, నవంబర్ 20, (ఆంధ్రప్రభ) :** మండల అధ్యక్షుడు లక్ష్మి నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈనెల 24వ తేదీన జరుగు నంద్యాల జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని, కరపత్రాలను విడుదల చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు వెంకట సుబ్బారెడ్డి, జన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్యం శెట్టి, మాట్లాడుతూ జిల్లా స్వర్ణోత్సవ మహాసభలను విజయవంతం చేయాలని, ప్రభుత్వం పాఠశాల పని వేళలను పెంచడం సరైనది కాదు అని వెంటనే పాఠశాల పని వేళలను తగ్గించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బివై సుబ్బారాయుడు, నరసింహారెడ్డి, డోన్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ ప్యాపిలి మండల అధ్యక్షులు రమేష్ నాయుడు యుటిఎఫ్ సీనియర్ నాయకులు లతీఫ్ ,కృష్ణ నాయక్, రామ్మూర్తి, అల్లిపీర, రహీం, భార్గవి, మనోహర్ ,శంషాద్ బేగం పాల్గొన్నారు.


కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

# ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తున్న అధికారులు

**కోడుమూరు, నవంబర్ 20, (ఆంధ్రప్రభ) :** కోడుమూరు మండలంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ముగిశాయి. బుధవారం గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన ,ఆటల పోటీలు, డ్రాయింగ్ పోటీలవిజేతలకు కోడుమూరు గ్రంథాలయ సంస్థ వారు జి.వి.ఆర్ ఉన్నత పాఠశాల విజేతలకుబహుమతుల ప్రధాన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తయి మూర్ భాష ,గ్రంథాలయ అసిస్టెంట్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఇలాంటి పోటీ కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని గ్రంథాలయాలను తరచుగా సందర్శించి పుస్తక పఠనం చేయాలని ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు ఉపదేశించారు.

# మద్దికెరలో ముందస్తు క్యాన్సర్ వ్యాధికి పరీక్షలు


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారులు

**మద్దికేర, నవంబర్ 20, (ఆంధ్రప్రభ) :** మండల కేంద్రమైన మద్దకెరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు శ్రీలక్ష్మి,రాగిణిలు ఆధ్వర్యంలో మండలంలో ఉన్న అన్ని గ్రామ సచివాలయం లందు బీపీ, సుగర్,క్యాన్సర్ వ్యాధిపై పరీక్షలు నిర్వహించడం జరిగింది అని సిహెచ్ఓ నిరంజన్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రతి ఇంటికి ఎం ఎల్ హెచ్ పి గ్రామ ఆరోగ్య కార్యకర్తలు పోయి ప్రతి మనిషికి బీపీ,షుగర్, క్యాన్సర్ పరీక్షలు నిర్వహించుచున్నారు. మరియు క్యాన్సర్ పై అవగాహన కల్పించి చున్నారు. అలాగే సిహెచ్ఓ నిరంజన్ బాబు హంప గ్రామము నందు అవగాహన కల్పించి స్క్రీనింగ్ నిర్వహిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శరీరంలో నొప్పిలేని గడ్డలు,మలము,మూత్రములో రక్తము పడుట,. అసాధారణ యేని రక్త శ్రావణం జరుగుట,రొమ్ముల నందు గడ్డలు ఉండుట,నోటి నందు దుర్వాసన,ఆకలి లేకపోవుట,బరువు తగ్గుట, జ్వరము వచ్చుట మొదలగు లక్షణాలు ఉన్నచో వైద్యులను సంప్రదించాలని తెలిపారు. ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


**RBL BANK ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్**

పరిపాలనా కార్యాలయం: 1వ లేన్, షాహుపురి, కొల్హాపూర్-416001

కంట్రోలింగ్ ఆఫీస్: వన్ ఇండియా బుల్స్ సెంటర్, టవర్ 2బి, 6వ అంతస్తు, 841, సేనాపతి బాపత్ మార్గ్, లోయర్ పరేల్ (వెస్ట్), ముంబాయి-400013. నేషనల్ ఆపరేషన్ సెంటర్: టెక్నోప్లెక్స్-1, 9వ అంతస్తు, ఆఫ్. వీర్ సావర్కర్ ఫ్లైఓవర్, గోరెగాంవ్ (వెస్ట్), ముంబాయి-400062. శాఖా కార్యాలయం: ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్, 6-3-865,4వ అంతస్తు, మైహోం జూపల్లి, గ్రీన్ పార్క్ హోటల్ఎదురుగా, గ్రీన్ ల్యాండ్స్, అమీర్‌పేట, హైదరాబాద్-500016.

**SARFAESI ACT 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద సెక్యూరిటైజేషన్ నోటీసు**

**ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్,** దిగువ కాలం నెం.2 లో పేర్కొనబడిన దరఖాస్తుదారు & సహ దరఖాస్తుదారు యొక్క హామీగల రుణదాత అయిన మేము మీ అందరికీ తెలియజేయునది ఏమనగా అసలు మరియు వడ్డీ చెల్లించడంలో / తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైన కారణంగా మా ఖాతాలలో మీ ఖాతా నిరర్థక ఖాతాగా వర్గీకరించబడినది. ప్రస్తుతం బాకీ **ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్** కు ఆపై తదుపరి వడ్డీతోపాటు మీరు చెల్లించవలసింది. అనేకమార్లు మేము కోరినప్పటికీ మీ ఖాతా(లు) బాకీ ఉన్న మొత్తం (లు) లను మీరు చెల్లించలేదు మరియు మీరు మీ యొక్క బాకీలను చెల్లించలేదు. కావున మేము, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క ఛాప్టర్-III యొక్క సెక్షన్ 13 (2) క్రింద నోటీసు జారీచేస్తూ, నోటీసు తేదీ నుండి **60 రోజులలోపు** పైన పేర్కొనబడిన మొత్తాలతోపాటు కాంట్రాక్చువల్ రేటు వద్ద తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు, మీ బాకీలు పూర్తిగా చెల్లించుటకు ఇతర డబ్బును చెల్లించవలసిందిగా కోరడం జరుగుతున్నది.

| క్ర.సం | రుణగ్రహీత పేరు, రుణ మొత్తం మరియు రుణ ఖాతా నెం. | తనఖా ఉంచిన ఆస్తి వివరణ | ఎన్‌పిఎ తేదీ & చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|
| 1 | 1) శ్రీ చిక్కోండు కురువ సురేష్ డోర్ నెం.1-121/1, గడివేములు కొత్తబస్టాండ్ దగ్గర, కర్నూలు, ఆంధ్ర ప్రదేశ్- 518 508 2) శ్రీమతి చిక్కోండు రాధమ్మ డోర్ నెం.1-121/1, గడివేములు కొత్తబస్టాండ్ దగ్గర, కర్నూలు, ఆంధ్రప్రదేశ్- 518 508 3) శ్రీమతి చిక్కోండు కురువ నాగలక్ష్మమ్మ డోర్‌నెం.1-121/1, గడివేములు కొత్తబస్టాండ్ దగ్గర, కర్నూలు, ఆంధ్ర ప్రదేశ్- 518 508 4) శ్రీ చిక్కోం డు కురువ పాపయ్య డోర్ నెం.1-121/1, గడివేములలు కొత్తబస్టాండ్ దగ్గర, కర్నూలు, ఆంధ్ర ప్రదేశ్- 518 508<br>**రుణ ఖాతా నెం. 809002474822 & 809002973110** | **షెడ్యూల్ ఆస్తి : శ్రీమతి చిక్కోండు కురువ నాగలక్ష్మమ్మ వారి స్వంతం** : 1వ వార్డు, గడివేములు గ్రామ పంచాయతీ, గడివేములు గ్రామం & మండలం, ఓర్వకల్ సబ్‌రిజిస్ట్రేషన్ జిల్లా, కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా, కర్నూలు జిల్లా, దిగువ తెల్పిన వివరాలు ఇంటి నెం.1-128/ఎఫ్, సర్వే నెం.314 పైకి , విస్తీర్ణం 143.74 చ.గ.లు, అసెస్‌మెంట్ నెం.89 కలిగి ఉన్న నెం.1-128/ఎఫ్ కలిగిన ఇల్లు. **సరిహద్దులు : తూర్పు వైపు** : దారి, **పడమర వైపు** : రుణగ్రహీత/చిక్కోండు కురువ నాగలక్ష్మమ్మ యొక్క మిగిలిన ఇంటి ఆస్తి (ఇంటి నెం.1-128/ఎఫ్) **ఉత్తరం వైపు** : దారి, **దక్షిణం వైపు** : ఎ.మద్దిలేటి యొక్క భూమి | **ఎన్‌పిఎ తేది 05-10-2024**<br>**మొత్తం బాకీ రూ. 17,30,765.12/-**<br>**05.11.2024 నాటికి చెల్లించవలసిన బాకీ**<br>**డిమాండ్ నోటీసు తేది 11-11-2024** |

ప్రస్తుతం **ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి ఇందుమూలముగా మీ బాకీలను పూర్తిగా చెల్లించుటకు రూల్స్ క్రింద ఏర్పాటు చేయబడిన విధంగా పై డిమాండ్ నోటీసు యొక్క అంశాలను ప్రచురించడం జరుగుచున్నది, దీనిని విఫలమైతే, మేము సదరు చట్టం క్రింద ఇవ్వబడిన ఏదేని లేదా అన్ని హక్కులను ఉపయోగించుట ద్వారా మా పేరున మీచే సృష్టించిన దిగువ సెక్యూరిటీ అమలుకు తదుపరి ఎలాంటి రెఫరెన్స్ లేకుండా అమలు చేయగలము.
చట్టం క్రింద సదరు ఫైనాన్షియల్ యొక్క రుణగ్రహీత మరియు గ్యారంటార్లపై **ఆర్‌బిఎల్ బ్యాంక్** కు లభించు అట్టి హక్కులు మరియు పరిష్కారాలకు భంగం వాటిల్లకుండా ఇట్టి ప్రచురణ చేయబడినదని దయచేసి గమనించగలరు. తదుపరి మీకు తెలియజేయునది ఏమనగా సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారం, మా యొక్క ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా మీరు పై హామీగల ఆస్తి యొక్క అమ్మకం, లీజు లేదా ఇతరత్రా పద్ధతుల ద్వారా బదలాయించుటకు లేదా పై సెక్యూరిటీతో లావాదేవీలు చేయుటకు లేదా విక్రయించుట నుండి నిషేధించబడినారు / నిరోధించబడినారు.

ప్రదేశం : కర్నూలు, తేదీ: 21-11-2024 — **సం/- అధీకృత అధికారి, ఆర్‌బిఎల్ బ్యాంక్ లిమిటెడ్**

**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడ లేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలుపొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా **29.11.2024న మ॥03.00గం॥లకు** వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీత లతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|
| జూబ్లీహిల్స్ | 103942510789 | దరూరు ప్రదీప్ | తండ్రి డి.వసంతు | 4-70, హరిజనవాడ, ఉల్చార, కర్నూలు, ఆంధ్రప్రదేశ్ -518468 | 19-03-2024 | 1,44,196.92 |

**వేలం తేది : 29.11.2024న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

**సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**